# పాతనగరంలో నామినేషన్లు

మలక్‌పేట, నవంబర్ 6 : అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన మూడోరోజు నల్లగొండ చౌరస్తాలోని సర్కిల్‌-6 డీసీ కార్యాలయం వద్ద మలక్‌పేట నియోజకవర్గ నామినేషన్ కేంద్రం-58 ఏసీ లో మూడోరోజు నాలుగు నామినేషన్లు దాఖలయ్యాయి. ఎంఐఎం అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే, చార్మినార్ పంజేషాకు చెందిన అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల సోమవారం మలక్‌పేట నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించిన అనంతరం ఒక్క నామినేషన్ సెట్ నామినేషన్ దాఖలు చేయగా, ఇండిపెండెంట్ అభ్యర్థులుగా సైదాబాద్ ఎస్‌బీహెచ్ కాలనీకి చెందిన కె.భార్గవి కజ్జయం, అక్బర్‌బాగ్ డివిజన్ ఆనంద్‌నగర్‌కు చెందిన ఎల్.అశోక్ నాథ్, పాత మలక్‌పేట డివిజన్‌కు చెందిన పొల్కం శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ రెబెల్ అభ్యర్థిగా ఒక సెట్ నామినేషన్ దాఖలు చేశారు. అయితే నలుగురు ఇండిపెండెంట్ అభ్యర్థులు నామినేషన్లు వేయగా, ఒక ఇండిపెండెంట్ అభ్యర్థి మహ్మద్ అక్రం అలీఖాన్ రెండోసెట్ నామినేషన్ వేశారు. ఆబాది పార్టీకి చెందిన సయ్యద్ అలీరాజ్, కొప్పుల సోమశేఖర్ నామినేషన్ పత్రాలు తీసుకెళ్లారని, సోమవారం వరకు మొత్తం 39 మంది నామినేషన్ పత్రాలు తీసుకెళ్లినట్లు ఆర్ఓ వెంకట ఉపేందర్‌రెడ్డి తెలిపారు.



మలక్‌పేట ఎంఐఎం అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేస్తున్న అహ్మద్ బలాల

### భారీ ఊరేగింపుతో నామినేషన్ దాఖలు

చాదర్‌ఘాట్, నవంబర్ 6 :మలక్‌పేట నియోజకవర్గం ఎంఐఎం అభ్యర్థి అహ్మద్ బలాల భారీ ఊరేగింపుతో నామినేషన్ దాఖలు చేశారు. మలక్‌పేటలోని జలాల్ స్వీట్ హౌస్ నుంచి ప్రారంభమైన బైక్ ర్యాలీ రేస్ కోర్స్ రోడ్డు, మలక్‌పేట మున్సిపల్ కాలనీ, రిలయన్స్ డిజిటల్, మహబూబ్ మాన్షన్ మార్కెట్, డీ మార్ట్ లేన్, అక్బర్‌బాగ్ చౌరస్తా, నుంచి ఫైర్ స్టేషన్ రోడ్డు నుంచి చంచల్‌గూడ సబ్‌స్టేషన్, చంచల్‌గూడ జైల్ నుంచి జూనియర్ కాలేజీ, డబీర్‌పురా బ్రిడ్జి, టీబీ దవాఖాన, చంచల్‌గూడ నయా సడక్ రోడ్డు, న్యూ మలక్‌పేట, ఆజంపురా ఆర్‌యూబీ, షహీఫా మసీదు, చాదర్‌ఘాట్ మీదుగా నల్లగొండ చౌరస్తాలోని మలక్‌పేట ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి ర్యాలీ చేరుకుంది. సోమవారం ఉదయం 11 గంటలకు ప్రారంభమైన నామినేషన్ ర్యాలీ నాలుగు గంటల పాటు కొనసాగింది.


భారీర్యాలీగా నామినేషన్ దాఖలు చేసేందుకు తరలిన మలక్‌పేట ఎంఐఎం అభ్యర్థి అహ్మద్ బలాల

### యాకుత్‌పురలో రెండు నామినేషన్లు

సైదాబాద్, నవంబర్ 6 : ఎన్నికల నామినేషన్ల నేపథ్యంలో సోమవారం యాకుత్‌పురలో రెండు నామినేషన్లు దాఖలయ్యాయి. చంపాపేటలోని యాకుత్‌పుర ఆర్వో కార్యాలయానికి ఎంఐఎం ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేస్తున్న జాఫర్ హుస్సేన్ మెరాజ్ తన అనుచరులతో ర్యాలీ వచ్చి నామినేషన్ దాఖలు చేశారు. విద్యార్థుల రాజకీయ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఎన్. అనిల్‌కుమార్ తన నామినేషన్లను దాఖలు చేశారు. ఇరువురు అభ్యర్థులు తమ నామినేషన్ల పత్రాలను యాకుత్‌పుర ఆర్వో ఈ.వెంకటా చారికి అందజేశారు. అభ్యర్థులు తమ బీ ఫాంలను సమర్పించి నామినేషన్ల వేశారు. నామినేషన్ల ప్రక్రియ మొదలైనప్పుటి నుంచి ఇప్పటికి యాకుత్‌పుర నుంచి ఇద్దరు స్వతంత్ర అభ్యర్థులు, ఒక మజ్లిస్ పార్టీ తరుపున, మరొకరు విద్యార్థి రాజకీయ పార్టీ తరుపున నామినేషన్లు వేశారు.


ఆర్వో వెంకటాచారికి నామినేషన్ పత్రం అందజేస్తున్న యాకుత్‌పుర ఎంఐఎం అభ్యర్థి జాఫర్‌హుస్సేన్‌మెరాజ్


కాంగ్రెస్ రెబెల్ అభ్యర్థిగా నామినేషన్ వేస్తున్న పాత మలక్‌పేట డివిజన్‌కు చెందిన పొల్కం శ్రీనివాస్

## బీఆర్ఎస్ గెలుపునకు కృషి చేయాలి


ఆసిఫ్‌నగర్ బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు లక్ష్మీనారాయణను సన్మానిస్తున్న ఆనంద్‌కుమార్ గౌడ్

మెహిదీపట్నం, నవంబర్ 6 : అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపునకు కృషి చేయాలని నాంపల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ ఇన్‌చార్జి సీహెచ్.ఆనంద్ కుమార్ గౌడ్ అన్నారు. సోమవారం నాంపల్లి నియోజకవర్గం ఆసిఫ్‌నగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చెన్నబత్ని లక్ష్మీనారాయణను ఆనంద్‌కుమార్ గౌడ్ కలిసి ఎన్నికల ప్రణాళికపై చర్చించారు. ఈ సందర్భంగా ఆనంద్‌కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ నేతృత్వంలో రాష్ట్రంలో చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించాలన్నారు. అసెంబ్లీ ఎన్నికల గెలుపునకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు ప్రదీప్ కుమార్ అగర్వాల్, నవీన్ ముదిరాజ్, నరేందర్ పాల్గొన్నారు.

## సీతారాంరెడ్డి నామినేషన్ దాఖలు

చాంద్రాయణగుట్ట, నవంబర్ 6 : చాంద్రాయణగుట్ట (67), బీఆర్ఎస్ అభ్యర్థిగా ముప్పిడి సీతారాంరెడ్డి బండ్లగూడ మండల కార్యాలయం ఆవరణలో రిటర్నింగ్ కార్యాలయంలో నామినేషన్ పత్రాలను సోమవారం దాఖలు చేశారు. చాంద్రాయణగుట్ట ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎం.సూర్యప్రకాశ్ నామినేషన్ పత్రాలను స్వీకరించారు. సీతారాంరెడ్డి సీనియర్ కార్యకర్తలు లలితాబాగ్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు జమ్మిచెట్టు రాజు, చాంద్రాయణగుట్ట డివిజన్ ప్రధాన కార్యదర్శి నరేశ్ కుమార్, ఎస్టీ విభాగం నాయకుడు గిరిధర్ నాయక్‌లతో కలిసి వెళ్లి నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు.

**NOTICE**

**IN THE HIGH COURT FOR THE STATE OF TELANGANA AT HYDERABAD**

**I.A.No. 4 of 2023 in S.A. No. 14 of 2023**

Between:
Syed Rahimuddin, Died per LRs
Syeda Zareena and Others
...Petitioners/Appellants
AND
Syed Azizuddin (Died)
Raghava Rao, S/o. Ramakrishna
Syed Osman, S/o. Late Syed Azizuddin
(LR of R-1)
..Respondents/Respondents

Please take notice that in the above I.A.No. 4 of 2023 in S.A. No. 14 of 2023 filed to bring Petitioners 2 to 9 i.e. Syeda Zareena and others as LRs of Late Syed Rahimuddin on record in S.A. No. 14 of 2023. The Hon'ble High Court in I.A. No. 5 of 2023 in S.A.No. 14 of 2023 granted permission to publish the notice in a Daily News Paper by way of substitue service and posted the case on 29-11-2023. In compliance of the Same, it is hereby informed to appear in person or through Counsel on 29-11-2023 at 10.30 AM without fail and if you failed to appear, the I.A. No. 4 of 2023 in S.A.No. 14 of 2023 and also the Second Appeal will be heard and decided in your absence in accordance with law.

**Sd/- SRINIVAS EMANI, Advocate**
No.1-7-32/B, Kamalaram Nivas
Road No.17, Chaitanyapuri
Hyderabad-500060
Cell: 9246373901

## యూపీహెచ్‌సీ సందర్శన



డాక్టర్‌ను అడిగి వివరాలు తెలుసుకుంటున్న డీఎంహెచ్ఓ రాజశ్రీ, ఎస్‌పీహెచ్ఓ బిల్జిస్ ఉన్నీసా

మలక్‌పేట, నవంబర్ 6 : మూసారాంబాగ్ డివిజన్‌లోని శాలివాహననగర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం డీఎంహెచ్ఓ డాక్టర్ రాజశ్రీ, ఎస్‌పీహెచ్ఓ డాక్టర్ బిల్జిస్ ఉన్నీసా సందర్శించారు. డీఎంహెచ్ఓ పదవీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత మొదటిసారి సందర్శించారు. దవాఖానలో సేవలు, మందులు, వసతులను పరిశీలించారు. ఏ యే రోజుల్లో ఎలాంటి కాంపులు నిర్వహిస్తున్నారు, ఎవరెవరికి ఎలాంటి సేవలు అందిస్తున్నారన్న విషయాలను డాక్టర్ తరుణ్‌ని అడిగి తెలుసుకున్నారు. మెరుగైన సేవలందించేందుకు తీసుకోవాలని జాగ్రత్తలను డాక్టర్ తరుణ్‌కు వివరించారు. రోగుల నుంచి ఎలాంటి ఫిర్యాదులు అందకుండా మెరుగైన వైద్యసేవలు అందించాలని, సిబ్బంది సకాలంలో విధులకు హాజరయ్యే చూడాలని రాజశ్రీ సూచించారు.

## బస్తీ దవాఖానలు ప్రతిష్టాత్మకం

**● ఉచితంగా 57 రకాల రక్త పరీక్షలు ● ఆన్‌లైన్‌లో వైద్య పరీక్షల సమాచారం**

సైదాబాద్, నవంబర్ 6 : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఆరోగ్యశాఖ, జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బస్తీ దవాఖానలకు విశేష స్పందన లభిస్తుంది. పేదలు ఎక్కువగా నివసించే ప్రాంతాలు, చుట్టు పక్కల ప్రాంతాల ప్రజల నుంచి దవాఖానలకు ప్రజలు వైద్యం పొందటాని వస్తున్నారు. దఖాఖానలో వైద్యసేవలు అందించటానికి ఒక వైద్యులు, నర్సు, ఒక అసిస్టెంట్ అందుబాటులో ఉంటున్నారు. మలక్‌పేట నియోజకవర్గ పరిధిలోని 15 బస్తీ దవాఖానలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ దవాఖానలకు ప్రతి రోజు అనేక పేద ప్రజలు దవాఖానలకు వచ్చి తమ అనారోగ్య సమస్యలను పరిష్కరించుకుంటూ మెరుగైన సేవలను ఆరోగ్య సేవలను పొందుతున్నారు.


బస్తీ దవాఖానలో వివరాలను నమోదు చేస్తున్న సిబ్బంది

### రక్త పరీక్షలన్నీ ఉచితమే ..

బస్తీ దవాఖానలో 87 రకాల డయాగ్రోస్టిక్ వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తున్నారు. పలు రకాల రక్త పరీక్షలన్ని ఇక్కడే చేస్తుండటంతో తమ అనారోగ్య సమస్యలను పరిష్కరించుకుంటున్నారు. గర్భిణులకు పరీక్షలు, చిన్నారులకు వాక్సినేషన్, బీపీ, షుగర్, సాధారణ వైద్య పరీక్షలతోపాటు గర్భిణులకు బీపీ, షుగర్ వ్యాధిగ్రస్తులకు నెలకు సరిపడే మందులను అందజేస్తారు. వైద్య పరీక్షల రిపోర్టులను రోగులకు తమ మొబైల్ ఫోన్లకు సమాచారం అందిచటంమే కాకుండా దవాఖాన, ఆన్‌లైన్ ఆరోగ్యశాఖ పోల్డర్‌లో సమాచారాన్ని నిక్షిప్తం చేస్తున్నారు. దీంతో వారి ఐడీ నంబర్, ఆధార్ కార్డు ఆధారంగా పరిశీలించి అవసరమైన వైద్యాన్ని డాక్టర్ అందించటానికి దోహదపడుతుంది.

### ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం..

సీజన్ మారటంతో ఎక్కువగా జ్వరం, గొంతు సమస్యలతో బాధపడే వారు వస్తున్నారు. సాధారణంగా ఎక్కువ చర్మ సంబంధమైన ఇబ్బందులు, అజీర్తికి సంబంధించిన సమస్యలతో వైద్య సేవలు పొందడానికి వస్తున్నారు. ప్రస్తుతం ఎక్కువగా సీజనల్ వ్యాధులతో బాధ పడే రోగుల అధిక సంఖ్యలో వస్తుండటంతో వారికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేస్తున్నాం.

**- డాక్టర్ బి. మేఘన**

### అందరికీ అందుబాటులో బస్తీదవాఖానలు..

బస్తీల్లో ఏర్పాటు చేసిన దవాఖానలు ఆహ్లాదకరమైన వాతావరణంలో నడుస్తున్నాయి. సాధారణంగా క్లినిక్‌లు అంటే చిన్న రూమ్‌ల్లో కన్పిస్తాయి. కానీ అందుకు భిన్నంగా పరిసరాల్లో ఆహ్లాదకరమైన వాతావరణం విశాలమైన గదులు, వైద్య సేవలు పొందటానికి వచ్చే వారు కూర్చోడానికి సరిపడా అన్ని వసతులు ఉన్నాయి. డాక్టర్ గది, డిస్పెన్సరీ గది, డయాగ్నొస్టిక్‌కు వసతుల కలిగి ఉన్నాయి.

## మాదన్నపేట కూరగాయల మార్కెట్ ధరలు



| కూరగాయలు | కిలో రూ. | కూరగాయలు | కిలో రూ. |
|---|---|---|---|
| ఆలుగడ్డ | 20 | సొరకాయ | 10 |
| టమాట | 24 | క్యాబేజ్ | 12 |
| వంకాయలు | 30 | క్యారట్ | 35 |
| బెండకాయ | 20 | క్యాలీఫ్లవర్ | 20 |
| మిర్చి | 50 | దొండ | 16 |
| గోకరకాయ | 30 | కీర | 20 |
| చిక్కుడు | 50 | దోసకాయ | 16 |
| బిన్నీస్ | 60 | క్యాప్సికమ్ | 35 |
| బీరకాయ | 20 | బీట్‌రూట్ | 20 |
| కాకరకాయ | 20 | | |

ఈ ధరలు నేటి ఉదయం 9.30గంటల వరకు కూరగాయల మార్కెట్‌లో అమలులో ఉంటాయని అధికారులు తెలిపారు